# ప్రభుత్వ వసతిగృహాల మరమ్మతులకు నిధులు మంజూరు

**ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్**



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ తెలిపారు. మరమ్మత్తులకు 94లక్షల 56వేల రూపాయలు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి శాసన సభ్యులు, పాశిం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కోటలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల మరమ్మత్తులకు రూ.35.80లక్షలు చిట్టేడు గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహానికి మరమ్మత్తులకు 10లక్షలు చిట్టమూరు మండలం మల్లాం గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహానికి మరమ్మత్తులకు 18లక్షలు చిట్టమూరు గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ బాలుర వసతి గృహానికి మరమ్మత్తులకు 13.72లక్షలు గునపాడు గ్రామంలో ఉన్న సాంఘిక

మిగతా 2లో

18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 7 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

# బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు



**పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు... నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు**

- పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు... గ్రామాల్లో ఎనీ టైం మద్యం
- తెల్లవారి నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు
- సిండికేట్ గా మారి ..విచ్చలవిడి మద్యం అమ్మకాలు
- బెల్టుషాపులకు ఆటోలలో మద్యం సీసాలు డోర్ డెలివరీ
- ఎక్కడికక్కడ వెలిసిన బెల్ట్ షాపులు... నేతల కనుసన్నల్లో నిర్వహణ
- పల్లెలు, కాలనీల్లో అందుబాటులో మద్యం
- బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వ్యాపారులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

పల్లెల్లో బెల్ట్‌షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నా రు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి. నాయుడుపేట పట్టణం నుంచి మండలం వ్యాప్తంగా గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెల్లో బెల్ట్ దుకాణాలను అక్కడ బార్లను తలపించేలా అక్రమంగా బెల్ట్ విక్రయం సాగుతుంది. పల్లెలు, మారుమూల గ్రామాలు రాత్రింబ వళ్లు మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్‌షాపులు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్ర యిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి.

**బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వ్యాపారులు తెల్లవారి నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు..**

నాయుడుపేట మండలం వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపు దందా జోరుగా సాగుతోంది. అధిక ధరలకు బెల్టు యాజమాన్యాలు జేబులు నింపుకునేందుకు నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులలో తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉదయం నుండి మొదలై రాత్రి వరకు కొనసాగుతున్న మద్యం అమ్మకాలు ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు కొనసాగుతాయి. కానీ బెల్ట్ షాపులకు మాత్రం జెండా పండుగ గాంధీ జయంతి ,పండుగలు అనే తేడా లేకుండా 24 గంటలు నాయుడుపేట మండలం వ్యాప్తంగా మద్యం అమ్మకాలు జరుగుతుండడం గమనార్హం. పట్టణ ప్రాంతంలో వైన్స్‌లు రాత్రి 10 గంటలకు మూసివేయగా బెల్ట్‌షాపుల్లో మాత్రం ఏ మధ్య రాత్రి అయినా తలుపు తట్టిన క్షణం ఏటీఎం లాగా కావలసిన మద్యం లభిస్తుంది.

**మద్యం దుకాణాల నుంచి బెల్టు షాపులకు సరఫరా...** నాయుడుపేట మండలంలోని చుట్టుపక్కల గ్రామాలు కలుపుకొని 200 పైగా బెల్ట్ షాపులు ఉన్నాయని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. మద్యందుకాణాలను నుంచి చుట్టుపక్కల గ్రామాలకు

మిగతా 8లో

# ముగ్గరు అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు

**సుమారు 30 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు (280 గ్రాములు), రూ.8 లక్షల విలువైన ఒక కారు, 2మోటార్ సైకిళ్ళు స్వాధీనం**

**అనుమానిత వ్యక్తులు మున్సిపల్ అధికారులని, ఇతర శాఖల అధికారులని చెబితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అంతర్ రాష్ట్ర దోపిడీ దొంగలు అరెస్టు కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 20-12-2024 తేదీ ఉదయం 10.45 గం. నుండి 11.05 గంటల సమయంలో 19-12-120, కేశవయనగుంట, తిరుపతి వద్దకు ముగ్గురు వ్యక్తులు వెళ్ళి ఇంటిలో ఒంటరిగా ఉన్న మహిళతో తాము మున్సిపల్ ఆఫీసు నుండి వచ్చినామని, ఇంటిలో ఉన్న వాటర్ కనెక్షన్‌లు, డ్రైనేజ్‌పైపుల కొలతలు వేయాలని ఆమెను నమ్మించినారు. ఆమె వారి మాటలు నమ్మి వారిని ఇంటి పక్కన, వెనుక ఉన్న డ్రైనేజ్ పైపుల వద్దకు తీసుకెళ్ళగా, ముందుగా వేసుకున్న పథకంలో బాగంగా మరో ముద్దాయి ఆమె ఇంటిలోకి వెళ్ళి ఇంటిలో ఉన్న బీరువా, ఆలమరాలో ఉన్న బంగారు నగలు, డబ్బులు దొంగిలించుకుని రాగా తరువాత అందరూ అక్కడి నుండి పారిపోయినారని తిరుపతి జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసు స్టేషన్‌లో కేశవయనగుంట, తిరుపతికు చెందిన పోలిన ధనమ్మ ఫిర్యాదు చేయగా, తిరుపతి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైందన్నారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు తిరుపతి అడిషనల్ ఎస్పీ నాగభూషణం రావు పర్యవేక్షణలో, తిరుపతి డిఎస్పి శ్యామ్ సుందరం, ఇన్‌స్పెక్టర్లు జి.ప్రకాష్ కుమార్, చిన్న పెద్దయ్య, శివ కుమార్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డితో సిబ్బంది



మిగతా 2లో

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

**ఏపీని నయవంచన చేసిన కేంద్ర ప్రభుత్వం**

**ప్రత్యేక హెూదా హామీల సాధన సమితి మండిపాటు**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కొన్ని రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని,రాష్ట్రాన్ని నయవంచన చేసిందని ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు చలసాని శ్రీనివాస్, జేడీ లక్ష్మీ నారాయణలు మండిపడ్డారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర విభజన హామీల మేరకు పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి అవసరమైన నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ఎంపీలు పార్లమెంట్లో ప్రశ్నించి సాధించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని వాపోయారు. 2014లో రాష్ట్రవిభజన తర్వాత ఏపీకి రాజధాని నిర్మాణానికి నిధులు కానీ, పోలవరం ప్రాజెక్టు పూర్తికి ఇవ్వాల్సిన నిధులు సైతం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని, పదేళ్ల తర్వాత ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్లో సైతం ఏపీకి మొండి చెయ్యి చూపించిందని ధ్వజమెత్తారు. అదేవిధంగా 45.72 మీటర్ల నీటి నిల్వ కెపాసిటీ గల ప్రాజెక్టును కేవలం 41.15మీటర్ల ఎత్తుకు కుదిస్తూ బడ్జెట్లో ప్రకటించడం దుర్మార్గమన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించకుండా, ప్రపంచ బ్యాంకు నుంచి అప్పును ఇప్పించి నయవంచన చేసిందని దుయ్యబట్టారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల అభివృద్ధి కోసం బడ్జెట్లో నిధులు కేటాయించడం మంచిదే. అదేవిధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు కూడా న్యాయం చేయాల్సిన బాధ్యత వారిపై లేదా అంటూ మండిపడ్డారు. రాష్ట్ర విభజన హామీల అమలు కోసం పాలకపక్షంతో పాటు ప్రతిపక్షాలు కూడా పార్టీలకు అతీతంగా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వారు చేసిన పొరబాటును గ్రహించి ఉభయ తెలుగు రాష్ట్రాలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సిపిఎం నేతలు టి.సుబ్రమణ్యం, విశ్వనాథ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ వసతిగృహాల మరమ్మతులకు నిధులు మంజూరు

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమశాఖ బాలుర వసతి గృహానికి మరమ్మత్తులకు రూ.8లక్షలు కోటలోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ మరమ్మత్తులకు రూ.8.9 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గ పరిధిలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలోనే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. నియోజకవర్గలోని వసతి గృహాల మరమ్మత్తులకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ వెల్ఫేర్ మాత్యులు డోలా బాల వీరాంజనేయులుకి ధన్యవాదాలు తెలిపారు.

## ఫిబ్రవరి 19 నుండి 28వ తేదీ వరకు కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శేషాచల పర్వతమూలంలో వెలసిన కపిలేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుండి 28వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా ఫిబ్రవరి 18న శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం జరుగనుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 15న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ప్రతి రోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు...** 19న ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం, 20న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 21న ఉదయం భూత వాహనం, రాత్రి సింహ వాహనం 22న ఉదయం మకర వాహనం, రాత్రి శేష వాహనం, 23న ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి అధికారనంది వాహనం, 24న ఉదయం వ్యాఘ్ర వాహనం, రాత్రి గజవాహనం, 25న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి అశ్వ వాహనం, 26న ఉదయం రథోత్సవం (భోగితేరు), రాత్రి నందివాహనం, 27న ఉదయం పురుషామృగ వాహనం, సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి తిరుచ్చి ఉత్సవం, 28న ఉదయం త్రిశూలస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, రాత్రి రావణాసుర వాహన సేవలు నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన హరి చౌహన్ నాయక్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసిన గిరిజన ముద్దుబిడ్డ, బంజా రాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న, మన లంబాడ బిడ్డ మూడే హరి చౌహన్ నాయక్ గిరిజన ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన 27సంక్షేమ పథకాలను మళ్లీ కొనసాగించాలని, గిరిజన కార్పొరేషన్ ద్వారా గిరిజన ప్రజలకి 90శాతం సబ్సిడీని అందిం చాలని అలాగే గిరిజన తండాలలో కటిక పేదరికం అనుభవిస్తున్న ప్రజలకి నూరు శాతం సబ్సిడీని అందిం చాలని, గిరిజన గ్రామాల్లోనూ, తాండాల్లో నివసిస్తున్న లంబాడ ప్రజలకి ఉచిత బోర్లు, స్ప్రింకర్లు, ఇతర సౌకర్యాలు అనగా రోడ్డు సౌకర్యం, నీటి సౌకర్యం, వైద్య సౌకర్యం, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ముఖ్యంగా చంద్రబాబు నాయుడుకి తెలియజేయడం జరిగింది. అలాగే వెనకబడిన రాయలసీమ ప్రాంతంలో గిరిజన ప్రజలు 16 లక్షలమంది ఉన్నారు కాబట్టి వారికి గిరిజన జీవనోపాధి ముఖ్యంగా తీసుకు రావాలని వారి దృష్టికి తెలియజేయడం జరిగింది. గిరిజన విద్యార్థులకి ప్రతినెల నిరుద్యోగ భృతి 3,000రూపాయలు వచ్చే బడ్జెట్లో కేటాయించాలని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సీఎం స్పందిస్తూ కచ్చితంగా గిరిజనులు ఆదివాసి బిడ్డలు, లంబాడ బిడ్డలు వారిపైన మాకు నమ్మకం, విశ్వాసం కలిగి ఉన్నామని, అలాగే వారిని కచ్చితంగా ఆదుకుంటామని గిరిజనును రాజకీయ, ఆర్థికంగానూ, విద్య పరంగానుముందుకు తీసుకెళ్తామన్నారు. వచ్చే 2025 వార్షిక బడ్జెట్లో ఇవన్నీ కేటాయిస్తామన్నారు.



## వైద్య విద్యార్థులతో సమానంగా తమకు ఉపకార వేతనం ఇవ్వాలి

### గురువారం కొనసాగిన ఎస్వీ వెటర్నరీ కళాశాల విద్యార్థుల ధర్నా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వైద్య విద్యార్థులతో సమానంగా తమకు ఉపకార వేతనం ఇవ్వాలని ఎస్వీ వెటర్నరీ కళాశాల విద్యార్థులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారమూ కొనసాగింది. విద్యార్థులు పరిపాలనా భవనంలోకి ప్రవేశించకుండా వర్సిటీ సిబ్బంది ప్రధాన ద్వారం మూసివేశారు. యూనివర్సిటీ పోలీసులు అక్కడికి చేరుకోవడంతో విద్యార్థులు పరిపాలనా భవనం ఎదుట నిరసనలు వ్యక్తం చేశారు. ఇన్చార్జివీసీ ప్రొఫెసర్ జేవీరమణ, ఇతర అధికారులు విద్యార్థుల వద్దకు చేరుకునిసమ్మె విరమించి తరగతులకు హాజరుకావాలని సూచించారు. స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం నుంచి జీవో విడుదల చేసే వరకు సమ్మె విరమించేదిలేదని విద్యార్థులు ముక్తకంఠంతో చెప్పడంతో కళాశాల అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ జగపతిరామయ్యను పిలిచి మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రు లకు ఫోన్చేసి తరగతులు బహిష్కరించి సమ్మె చేస్తున్న సమాచారం అందించాలని, విద్యార్థుల వద్ద సెల్ ఫోన్లను తీసుకోవాలని నోటీసు జారీ చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి తగున్యాయం చేయాలని విద్యార్థులు కోరారు.




# ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)



బృందాలుగా ఏర్పడి, పాత నేరస్తుల గురించి విచారించి, వారి యొక్క కదలికల పైన నిఘా పెట్టి, ఈ దినం అనగా 06-02-2025 ఉదయం 09.30 గంటల కు తిరుపతి-చెర్లోపల్లి బై పాస్ రోడ్డు లో పై కనబరిచిన నేరాలు చేయడానికి అలవాటు పడిన అంతర్ రాష్ట్ర ముద్దాయిలను అదుపులోకి తీసుకొని, వారి నుండి సుమారు సుమారు రూ.21లక్షల విలువైన బంగారు ఆభరణములు 280 గ్రాములు, రూ.8లక్షల విలువైన ఒక కారు, రెండు మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింద న్నారు. ముద్దాయిలు కృష్ణ, అతని తమ్ముడు శరత్, వేణు గోపాల్ ఒక సభ్యులుగా ఉండి వారి సహచరులు రవి, గణేష్, ప్రశాంత్‌లతో కలసి చెడు అలవాట్లుకు అలవాటు పడి, యుక్తవయసు నుండి దొంగతనలు చేయడం మొదలు పెట్టారు. ఆ క్రమంలో వీరు బస్‌లలో ప్రయాణించు ప్రయాణీకుల వద్ద బ్యాగు దొంగతనములు, జేబు దొంగతనాలు, రాత్రివేళ ఇంటి దొంగతనాలు, మోటార్ సైకిల్ దొంగతనములు చేస్తూ అలాగే మోసాలకు పాల్పడి, మున్సిపల్ అధికారులము అని చెప్పి, ఒక గ్రూప్‌గా ఏర్పడి కాలనీల లో తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను గమనించి వారి ఇంటి వద్దకు వెళ్ళి, మేము మున్సిపల్ అదికారులము అని చెప్పి, ఇంటి లో వాటర్ పైపులు కొలతలు వేయాలి, అని వారిని నమ్మించి మోసం చేసి వారి ఇంటిలోకి వెళ్ళి ఇంటిలోని విలువైన బంగారు, నగదు దొంగిలిస్తారు, దొంగిలించిన సొత్తులతో విలాసవంతమైన జీవితము గడుపుతున్నారు. వీరిపై పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు కాగా కొన్ని కేసులలో జైలుకు కూడా వెళ్ళినారు. వీరిపై కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పలు కేసులు ఉన్నవి. ముద్దాయిలు దొంగతనములు చేయడానికి ఉదయం, మధ్యాహ్నం సమయంలో అనగా సుమారు 10.30 గంటల నుండి 03.30 గంటల మధ్యలో ఇంటిలో ఒంటరిగా ఉన్న మహిళలు ఎంచుకుని, వారితో తాము మున్సిపల్ ఆఫీసు నుండి వచ్చినాము అని నమ్మించి ఇంటిలోకి వెళ్ళి దొంగతనములు చేస్తారని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. దొంగలు షిమోగా జిల్లా, కర్నాటకకు చెందిన కృష్ణ, శరత్, వేణుగోపాల్ అలియాస్ గోపిలు అని తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన తిరుపతి ఇన్స్పెక్టర్లు జి.ప్రకాష్ కుమార్, చిన్న పెద్దయ్య, శివ కుమార్ రెడ్డి, ఎస్.ఐ ప్రదీప్ కుమార్ రెడ్డి, క్రైమ్ పార్టీ సిబ్బంది హెచ్.సిలు రవి ప్రకాష్, మురళి, మునిరాజులు, బసవరాజు రమేశ్, గోపికృష్ణ, వినాయక, పి.సిలు నాగరాజు శెట్టి, మోహన్, ప్రసాద్, హరిప్రసాద్, సైబర్ సెల్ సిబ్బంది రాజశేఖర్‌లను జిల్లా ఎస్పీ అభినందించి వారికి నగదు రివార్డులు అందజేశారు.

## సబ్ కలెక్టర్, డీఎస్పీలను కలిసిన ఎఫ్ఎఫ్ఈ కమిటీ సభ్యులు



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో నిర్వహణ కమిటీ సభ్యులు గూడూరు పట్టణంలో సబ్ కలెక్టర్, డీఎస్పీలను మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణంలోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో ప్రముఖ చరిత్రకారులు నసీర్ అహ్మద్ సౌజన్యంతో ఈ నెల 8, 9 తేదీలలో నిర్వహించనున్న ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పోకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఆదివారం ఎక్స్ పో ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఫ్ఎఫ్ఈ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. సబ్ కలెక్టర్ స్పందిస్తూ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని నిర్వాహకులను అభినందించారు. అనంతరం డీఎస్పీ డాక్టర్ పి.గీతా కుమారిని కలిశారు. ప్రముఖ చరిత్రకారులు నసీర్ అహమద్ సేవలను డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. గోడపత్రికను ఆవిష్కరించారు. డీఎస్పీ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా స్వాతంత్ర్య సమరయోధుల వర్ణ చిత్రాల ప్రదర్శనను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం నూతనంగా గూడూరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి.గీతాకుమారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాలలో ఎఫ్ఎఫ్ఈ కమిటీ సభ్యులు నాశిన భాస్కర్ గౌడ్, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయ పాలకమండలి మాజీ అధ్యక్షులు గాధంశెట్టి గిరిబాబు గుప్తా, పఠాన్ షంషాద్ ఖాన్, షఫీ మౌలానా, బీఎస్ఎన్ఎల్ విశ్రాంత అధికారి యస్దాని భాయ్, కాలేషా, షేక్ హాషిమి, ఎండీ ఇబ్రహీం, షేక్ ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సబ్సిడీతో సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకోండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి తిరుపతి నగరంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి 2.0 పథకం కింద ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 2 లక్షల 50 వేల ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి ఆసక్తి ఉన్న లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయం లో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, పాన్ కార్డు, కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, ల్యాండ్ డాక్యుమెంట్స్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.



## ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదానంపై అవగాహన

**వాకాడు /కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులకు రక్తదానంపై కళాశాల యాజమాన్యం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సందీప్, డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ నేటి యువత సమాజసేవలో పాల్గొని, తరచూ రక్త దానం చేయాలన్నారు. అలాగే రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలకు, రోడ్డు ప్రమాదాల గురైన బాధితులకు రక్తం చాలా అవసరమని అలాంటి వారికి రక్తదానం చేయడం మహాభాగ్యం అన్నారు. అదేవిధంగా రక్తం దానం చేయడం వలన ఆరోగ్యకరమైన ఉపయోగాలు కూడా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి, ఏఓ రవీందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఉదయ్ కుమార్, హరికృష్ణ రెడ్డి తాతలు పాల్గొన్నారు.



## 11న ప్రభుత్వ విప్ సభను జయప్రదం చేయండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు మాట్లాడుతూ ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్‌లో ఈ నెల 11న కూటమి ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్ సన్మాన సభ నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ స్థాయిలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సన్మాన సభకు హాజరై విజయవంతం చేయాలన్నారు. మొదటగా ద్విచక్ర వాహన ర్యాలీ అనంతరం సన్మాన సభ నిర్వహిస్తున్నారు. కూటమి అభ్యర్థులు విజయవంతం చేయాలన్నారు.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కృత్తిక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంబేద్కర్ భవన్ పవిత్రతను మంట కలుపుతున్నారు

### ఏపీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి ధర్మయ్య ధ్వజం

**తిరుపతి రూరల్, మేనేజర్‌న్యూస్:** తిరుపతి బాలాజీ కాలనీలోని చల్లప్ప మేస్త్రి మెమోరియల్ అంబేద్కర్ భవన్‌ను పదవీ విరమణ పొందిన తర్వాత కూడా కొంత మంది అంబేద్కర్ భవన్‌ను దెబ్బతీసేలా తామే నాయకులమని చెప్పుకుంటూ అమాయకులైన ఇతర ఎస్సీ సంఘాలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిశెట్టి ధర్మయ్య ధ్వజమెత్తారు. గురువారం స్థానిక ప్రైవేట్ హొటల్లో నిర్వహించిన ఏపీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా శాఖ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. తిరుపతి జిల్లా శాఖ అధ్యక్షులుగా పి.చంగల్రాయులు, ప్రధాన కార్యదర్శిగా కే.భూపాల్, కోశాధికారిగా ఎం.ధనుంజయులులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కులానికి ద్రోహం చేసే నేతలు ప్రజలకు శాపంగా మారారన్నారు. కులం పేరు చెప్పుకుంటూ వ్యక్తిగత లాభం కోసం ప్రజలను మోసం చేసే నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం సమాజాన్ని విడగొడుతున్నారు. ఇలాంటివి ప్రజలు గుర్తించి చైతన్యంతో తగిన గుణపాఠం చెప్పాలి అన్నారు.



## మాతంగి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** మాతంగి అమ్మవారు మా మాదిగల దేవత అంటూ ఆ ప్రాంతం వారంతా తమ అమ్మకు జరిగే పూజను చూసి తెగ మురిసిపోతూ ఉంటారు. రాజ శ్యామల మాతంగి అమ్మవారి నవరాత్రి వేడుకలలో భాగంగా 11మంది మాతంగులకు గూడూరులోని మన విజయదుర్గ అమ్మవారి ఉపపీఠం నందు పూజ నిర్వహించి వారందరినీ అమ్మరూపాలుగా ఆరాధించారు. తదుపరి వారికి దక్షిణ సహిత తాంబూలాలు, వస్త్రాలు సమర్పించి వారి దివ్య ఆశీస్సులు అందుకోవటం జరిగింది. భక్తులందరూ పై కార్యక్రమంలో పాల్గొని అమ్మ ఆశీస్సులను పొందారు.



### శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి వద్ద

## ఇష్టా రాజ్యంగ అంబులెన్స్‌ల పార్కింగ్

### చోద్యం చూస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి వద్ద అంబులెన్స్‌ల పార్కింగ్ మారింది. ఆస్పత్రికి ముందు భాగంలో గతంలో అంబులెన్సులను ఇష్టారాజ్యంగా పార్క్ చేయడంతో ఎంతోమంది ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. దీంతో గతంలో అనేక ప్రసారమాధ్యమాల్లో అంబులెన్స్‌ల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వార్తలు ప్రచురితమయ్యాయి. దీంతో స్పందించిన ఏరియా ఆస్పత్రి సిబ్బంది అంబులెన్స్‌లను అక్కడి నుండి తొలగించారు. దీంతో కొంతకాలంగా నిశ్శబ్దంగా ఉన్న అంబులెన్సుల ఓనర్లు మళ్లీ అంబులెన్సులను యధా స్థానానికి చేర్చారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మళ్లీ సమస్యలు మొదలైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ అంబులెన్సుల వ్యవహారం వెనుక పెద్ద స్కాం జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో రోగులకు సహాయం చేయాల్సిన ఆసుపత్రి సిబ్బందే చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నత స్థాయి అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.



## విద్య పేదరికాన్ని దూరం చేస్తుంది



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని తిరుపతి సత్యం ఐఐటి అకాడమీ చైర్మన్ జి.సత్యనారాయణ,బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత ఎం.రాధయ్యలు తెలిపారు. పట్టణంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో నిర్వహించిన మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్లో ఏర్పాటై ఉన్న శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ యం.శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తిరుపతి సత్యం ఐఐటి అకాడమీ చైర్మన్ జి.సత్యనారాయణ, బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత ఎం.రాధయ్యలు మాట్లాడుతూ విద్య పేదరికాన్ని దూరం చేస్తుందని, ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లి, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులకు మెమెంటోస్, ఉపాధ్యాయులకు సన్మానాలు, వంటి కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు పలు వేషదారణలలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ కెఆర్.రెడ్డి చంద్ర మోహన్, రాఘవరెడ్డి, చంద్రశేఖర్, హరి, యాంతోని, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రముఖులు హాజరయ్యారు.

## ఎన్ఐఓటిలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ధర్నా

### మద్దతుగా పాల్గొన్న పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం తూపిలి పాలెం గ్రామం వద్ద సముద్రతీరాన ఎన్ఐఓటి (నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ)లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ధర్నా చేపట్టారు. గురువారం బిజెపి గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, తూపిలిపాలెం గ్రామ కాపులు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో ఎన్ఐఓటి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములతో స్థానికలు ప్రభుత్వాన్నికి భూమిని కేటాయించి ఎన్ఐఓటి ప్రాజెక్టును గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు సెంట్రల్ మినిస్టర్ తూపిలి పాలెంలో ఎన్ఐఓటి నిర్మాణంనకు శంకు స్థాపన చేశారు. అప్పటినుంచి పనులు పూర్తయి ఎన్ఐఓటి కార్యాలయంలోని స్థానికులకు ఉద్యోగాలుకల్పిస్తామని భరోసా ఇచ్చి ఇప్పటికి పట్టించుకోని దుస్థితి ఏర్పడిందని పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మండిపడ్డాడు. ఎన్ఐఓటిలో పనిచేస్తున్న సిబ్బందికి సెంట్రల్‌మినిస్టర్‌తో మాట్లాడి విజిలెన్స్‌తో విచారణ జరిపించి న్యాయం జరిగేలా ఈ ధర్నాతో హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులతో చర్చలు జరిపి ఎన్ఐఓటి సిబ్బంది ఈ ప్రాంత వాసులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూపిలి పాలెం గ్రామ పెదకాపు మహేంద్ర, స్థానిక ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### అన్నా బాగున్నారా...

## షణ్ముగంను ఆప్యాయంగా పలకరించిన నారా లోకేష్

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో జరుగుతున్న నేషనల్ బీసీ సెల్ సెమినార్‌లో పాల్గొనే నిమిత్తం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్యతో పాటు ఢిల్లీ చేరుకున్న బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం ఢిల్లీ నందు గల రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార నివాసం నందు రాష్ట్ర మానవ వనరులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కలసి కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగంను అన్న బాగున్నారా అంటూ ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా 6.7వ తేదీలలో ఢిల్లీలో జరుగుతున్న నేషనల్ ఓబీసీ సెమినార్ కార్యక్రమాల వివరాలు జాతీయ స్థాయిలో బీసీ వర్గాల డిమాండ్ల గురించి వివరించి మద్దతు కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని బీసీ వర్గాలకు వెన్నుదన్నుగా ఉంటామని తెలపడం జరిగింది రాష్ట్రంలో బీసీ వర్గాలకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు గురించి గ్రామస్థాయికి తీసుకువెళ్లాలని చురుకుగా పనిచేయాలని తెలపడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం తెలిపారు.



# అధికారులు, సిబ్బంది సమయ పాలన ఖచ్చితంగా పాటించాలి

## - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం జిల్లా సచివాలయం లోని జ్యోతిరావు పులే భవన్, వివేకానంద భవన్, అంబేద్కర్ భవన్ లోని అన్ని కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కార్యాలయాలలోని అధికారులు,సిబ్బంది సమయపాలన పాటిస్తూ కార్యాలయపు వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సచివాలయం లోని 3 భవనాల్లో ఇది వరకే వివేకా నంద భవన్,జ్యోతి రావ్ పూలే భవన్ లకు పెయింటింగ్ చేయించడం జరిగిందని,అంబేద్కర్ భవన్ లో కూడా పెయింటింగ్ చేయడం జరుగుతున్నదని, కార్యాలయపు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా వుండేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని తెలిపారు. నిరుపయోగమైన వస్తువులను తొలగించాలన్నారు. ప్రతి సెక్షన్ లోనూ ఫైల్స్ ను సక్రమంగా ఉంచుకోవాలని,సరియైన రీతిలో భద్ర పరచుకోవాలని ఆదేశించారు.జిల్లా సచివాలయ ఆవరణం లో వాహనాల పార్కింగ్ కు షెడ్ ను నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఏ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, తదితరులు పాల్గొన్నారు.




# అర్హులకు మాత్రమే రుణాలు అందేలా చూడాలి

# నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టండి

## - ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం తరపున స్వయం ఉపాధి పథకాలకు అందించనున్న వివిధ కార్పొరేషన్ రుణాలు అర్హులకు మాత్రమే అందేలా చూడాలని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో గురువారం మున్సిపల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ రుణాలకు అందుతున్న అర్జీలను పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటినుంచే నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక గంగన్న శిరస్సు ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ పూర్తి కావడంతో అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం టౌన్ హాల్, ఎస్టీపీ ప్రాజెక్టు తదితర పనులపై చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, టిపిబిఓ ఇందిరా,ఏఈ స్నేహ ప్రియా, సర్వేయర్ ఆంజనేయులు, మెప్మా మేనేజర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం పిల్లలకు అందించాలి ఎపి ఫుడ్ కమీషన్ చైర్మన్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పేదలు, విద్యార్థులు, గర్భిణులకు ఆహార భద్రత కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు అందాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి తెలియజేశారు. నాయుడుపేట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంట గదులు, బియ్యం, కూరగాయల నిల్వలను పరిశీలించారు. విద్యార్థుల భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే తన వాట్సాప్ 9490551117కు సమాచారం అందించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, తనిఖీ చేసిన ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తన మన పర భేదం లేకుండా పార్టీలకు అతీతంగా పేద బడుగు బలహీన వర్గాల ఆకలి తీర్చే కార్యక్రమం ఇది. ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ చూడాలన్నదే ప్రభుత్వం ఇచ్చే ఉచిత ఆహార భోజనం అని ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి అన్నారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పరిసరాలను, వంట గదులను, బియ్యం, కూరగాయల నిల్వలను పరిశీలించడం జరిగిందన్నారు . విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాన్నారు. చిన్నచిన్న లోపాలను సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. విద్యార్థులకు అందిస్తున్న సేవలు సంతృప్తి కరంగా తెలిపారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే వాట్సాప్ నెంబర్ 9490551117కు సమాచారం అందిస్తే చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎంఈఓ మునిరత్నం ,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.




# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువ 12 వరకు పెంపు

## : కార్యనిర్వహణాధికారి బిసి కార్పొరేషన్ శ్రీదేవి



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈ నెల 12 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 12 లోపు అప్లై చేసుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి శ్రీదేవి ఒక ప్రకటనలో గురువారం వెల్లడించారు.

# ద్విచక్ర వాహనాల తనిఖీ చేసిశ్రీన ఎస్సై స్వర్ణ తేజ



**పలమనేరు మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని జవిలి వీధి, లింగాయత్ వీధి, గుడియాత్తం రోడ్డు వివిధ ప్రాంతాలలో పలమనేరు అర్బన్ ఎస్ఐ స్వర్ణ తేజ ద్విచక్ర వాహనాల రికార్డులను పరిశీలించారు. హెల్మెట్ దారణ, బండికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేదా అని ఆమె పరిశీలించారు. రికార్డులు సక్రమంగా ఉంటే అలాంటి వాహనాలను పంపి వేశారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు లైసెన్స్ తప్పక ఉండాలన్నారు. పట్టణంలోని ప్రధాన వీధులలో వన్ సైడ్ పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు. పట్టణంలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్లపై నిర్వహించే వ్యాపారస్తుల రోడ్డు పక్కన ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్డుపై వ్యాపారస్తులు తోపుడు బండ్లు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు.

# వైసిపి మహిళా అధ్యక్షురాలకు ఆత్మీయ సత్కారం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన రాధిక పురంధర్ రెడ్డికి వైసీపీ నాయకులు గురువారం ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మహిళా అధ్యక్షురాలు రాధిక పురంధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలను, నాయకులను కలుపుకొని సమిష్టిగా వైకాపా పటిష్టతకు కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం వైసిపి నాయకులు రాధికా పురంధర్ రెడ్డిని గజమాలతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు బట్టే సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి పేట ధనుంజయ రెడ్డి, జిల్లా కార్యదర్శి మరకాల కుప్పం రామయ్య, చవటకుంట సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు బత్తల చిరంజీవి రెడ్డి, వెదురు కుప్పం, మారేపల్లి మాజీ సర్పంచులు పేట నీరజ రాధాకృష్ణారెడ్డి, పేట రమేష్ రెడ్డి, వైసీపీ నాయకులు పుత్తూరు భాస్కర్ రెడ్డి, పుత్తూరు మోహన్ రెడ్డి, చెన్నారెడ్డి, వాసు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను కలిసిన వినోద్ రాథోడ్

**తిరుపతి రెవిన్యూ మేజర్‌న్యూస్:** ఎస్ వి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ అప్పారావును భారత్ యువజన వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్ వి యూనివర్సిటీలో ఎస్టీ ఎస్సీ బీసీ బ్యాక్లాగ్ పోస్టులను విడుదల చేయాలని ఆయనను కోరడం జరిగింది. అదేవిధంగా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ రేపు నెలలో విడుదల చేయాలని ఆయనను కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లితప్పకుండా మీరు చెప్పే విధంగా చేస్తామని తెలియజేశారు.



# ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన ఏడీఏ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరులో రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాన్ని గురువారం వ్యవసాయ శాఖ ఏడిఏ సి శివకుమార్ అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. పెనుమూరులోని రాఘవేంద్ర ఫర్టిలైజర్ ఎరువుల దుకాణంలో అధిక ధరలో ఎరువులు విక్రయిస్తున్నారని సమాచారంతో ఈ తనిఖిల లు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు ఎరువులు ఈ పాస్ ప్రక్రియ ద్వారా ద్వారా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగె డీలర్లు అందరూ ప్రతిరోజు ఎరువుల నిల్వలని ఈ పాస్ మిషన్ నిల్వలతో సరిపోలుస్తున్నారా అని పరిశీలించడం జరిగినది. రైతులు కూడా ఎరువుల కోనుగోలు ఆధార్ కార్డ్ ఆధారంగానే చేయాలని సూచించారు. డీలర్లు ప్రతి రోజు తప్పనిసరిగా ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల స్టాకు బోర్డు రైతులకు కనపడే విధంగా ప్రదర్శించాలని సూచించారు. అనంతరం రైతుల పంట వివరములను ఎప్పటికప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్లైన్ చేయాలని ఏవో లకు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తవణంపల్లి, పెనుమూరు మండల వ్యవసాయ అధికారులు శ్రీనివాసులు . అగ్రికల్చర్ అసిస్టెంట్ లో ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.



# గురుదక్షిణమూర్తికి బంగారు రుద్రాక్ష హారం విరాళం : ఈఓ బాపిరెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీమేధా గురుదక్షిణామూర్తి స్వామికి శ్రీచైతన్య విద్యా సంస్థలు చైర్ పర్సన్ డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి. సుమారు 8 లక్షలు విలువ గల 32 పంచముఖ రుద్రాక్షల బంగారు హారాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపి రెడ్డికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, ప్రోటోకాల్ ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

**- తహశీల్దార్‌లు ఒక ప్రణాళిక ప్రకారం నిర్ణీత గడువు లోపు అర్జీలను పరిష్కరించండి**

**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులలో అందిన అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించేలా తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధపెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తహశీల్దార్ లను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డిఓలు తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, ఆర్ఐలు, ఏడి సర్వే, మండల సర్వేయర్లు, ఇతర సంబంధిత అధికారులతో రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీల పరిష్కారరానికి తీసుకుంటున్న చర్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని,ఈ సదస్సుల్లో అందిన అర్జీల పరిష్కారం పై రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి భాద్యతతో పని చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే అర్జీలను ప్రణాళికాబద్ధంగా నిర్దేశించిన గడువు లోపు పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారానికి సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారునికి సమాచారం అందించి వారి సమక్షంలో వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు. అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా కార్యాలయంలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చే ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.రెవెన్యూ సిబ్బంది వారి విధులను వారు సమర్థ వంతంగా భాద్యతాయుతంగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు.ఈ సమావేశానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జేసి జి.విద్యాదారి, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, ఆర్డిఓలు, తహశీల్దార్లు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

**- దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎం. రవికృష్ణ**

**- ఆలయ భూముల్లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండల పరిధిలోని విన్నమాల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన భూములలో దేవదాయశాఖ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరస్వామి దేవస్థానంకు చెందిన సర్వే నెంబర్ 238/1ఏలో 0.26 సెంట్ల భూమిని ఆక్రమించి పెన్సింగ్ ఏర్పాటు చేయడంతో దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎం రవికృష్ణ తమ సిబ్బందితో అడ్డుకున్నారు. ఈ క్రమంలో గురువారం ఈఓ నేరుగా దేవదాయశాఖకు సంబంధించిన భూమిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ దేవదాయశాఖ భూమిని అక్రమించి పెన్సింగ్ ఏర్పాటు చేసిన వారి పై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆక్రమణదారుడుపై పై కేసును సైతం నమోదు చేసి ఉన్నారన్నారు. దేవదాయ శాఖ భూములను ఎవరైనా ఆక్రమిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎం. రవికృష్ణ హెచ్చరికలు జారీ చేశారు.






# వెనుకబడిన వర్గాలు విద్యనభ్యసించాలి

**- రాజ్యాధికారం వైపు అడుగు లేయాలి - రాజ్యాంగ ఫలాలు అందుకోవాలి**

**- నేషనల్ బిసి సెమినార్లో చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు విద్యనభ్యసించినప్పుడే రాజ్యాధికారం వైపు అడుగులేసేందుకు అవకాశం దొరుకుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లో లీడర్,జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు. ఫలితంగా రాజ్యాంగ ఫలాలు అందుకునేందుకు అవకాశం దొరుకుతుందన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు పార్లమెంటులో ప్రాధాన్యత కల్పించాలిలి అనే అంశంపై గురువారం ఢిల్లీలోని ఆంధ్ర భవన్లో జరిగిన నేషనల్ బీసీ సెమినార్ లో బిసి సంఘం నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ తమ హక్కులు, ప్రయోజనాల సాధన కోసం అన్ని సామాజిక వర్గాలు పోరాటం చేయడంలో తప్పు లేదని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ, విద్యుతోనే వాటిని సహకారం చేసుకోవచ్చునని చెప్పారు. దేశంలోని అన్ని వనరుల పై వెనుకబడిన వర్గాలకు హక్కు ఉందనీ.., ఐక్యతతోనే వాటిని సాధించుకోవచ్చని ఆయన తెలిపారు. పార్లమెంటులో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని చేస్తున్న పోరాటాన్ని భారత ప్రభుత్వం తప్పక గుర్తిస్తుందని, బీసీలకు సముచిత స్థానాన్ని కల్పిస్తుందని తాను ఆశిస్తున్నట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం కల్పించడమే కాకుండా వారికి అండగా నిలుస్తుందని ఎంపీ దగ్గుమళ్ళ వెల్లడించారు.

# వీకేఆర్‌వై కాలనీలో కొనసాగుతున్న అక్రమ కట్టడాలు!

**- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వరదయ్యపాళ్యం మండలం వి కే ఆర్ వై గిరిజన కాలనీ వద్ద అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల వి కె ఆర్ వై గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు.. అయితే తాహసిల్దార్ కు అందిన ఫిర్యాదుల మేరకు పనులను నిలుపుదల చేశారు.తాజాగా వికేఆర్వై కాలనీ కూడలి నుండి హీరో పరిశ్రమకు వెళ్లే మార్గంలో కుడిచేతివైపుగా రాచర్లకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి ఎలక్ట్రిక్ సిటీ డిఈగా విభాగం కు చెందిన అయిన ఆయన అక్రమంగా ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసి నిర్మాణాలను దర్జాగా చేపడుతున్నారు. అయితే ఇంత జరుగుతున్నా నియంత్రించాల్సిన రెవె న్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా వారు వ్యవహరిస్తున్నారు. అంతేగాక పట్టపగలే నిర్మాణాలు జరుగుతున్నా రెవిన్యూ అధికారుల నుండి ఏమాత్రం స్పందన లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామస్థాయిలో అక్రమ కట్టడాలు, దుకాణాలను నియంత్రించాలని ఆ గ్రామస్తులు కోరారు.



# మహిళల సంక్షేమమే టీడీపీ ధ్యేయం : ఎమ్మెల్యే డా.నెలవల

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళా అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాటలు వేశారని కూటమి ప్రభుత్వం మహిళా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో మహిళల ఉన్నతికి ఎన్నో పథకాలు అందించిందని మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల.విజయశ్రీ అన్నారు. నాయుడుపేటలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన డ్వాక్రా మార్కెట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమె మహిళల కోసం టిడిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత, స్త్రీ సంక్షేమం గురించి కృషి చేస్తోంది తెలుగుదేశం పార్టీ అని,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు ఆనాడు మహిళలకు ఆస్తిలో భాగం కల్పించి మహిళా అభివృద్ధికి మొట్టమొదటి అడుగు వేశారని అదే స్ఫూర్తితో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తూ పాలను కొనసాగిస్తున్నారని అన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు అనగానే ఐటీ అభివృద్ధి, సంస్కరణలే కాదు,సమాజంలోమహిళలు శక్తివంతులుగా ఎదగడానికి.ఆయన చేసి కృషిని ప్రముఖంగా చెప్పుకోవాలన్నారు.మరో రకంగా చెప్పాలంటే మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం తెలుగుదేశం పార్టీనే అని అన్నారు.. మహనీయుడు ఎన్టీఆర్ పాలనలో మగవారితో సమానంగా ఆస్తిహక్కు, తిరుపతిలో తొలి మహిళా యూనివర్శిటీ ఏర్పాటు, రాజకీయాల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు,సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేసి.. మహిళలకు ఆత్మగౌరవం కల్పించారని అన్నారు. ఎన్టీఆర్ తర్వాత. సీఎం చంద్రన్నపాలనలోనే.మహిళలు.. ఆకాశమంత ఎత్తుకు ఎదిగారని, పేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. డ్వాక్రా సంఘాల ఏర్పాటు.. మహిళా కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు మహిళ లీల స్వయం ఉపాధి సాధికారతో ముందుకు వెళ్లడం ఆనందదాయకమని ఇలాంటి ఒక మహోన్నతమైన కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు. అనంతరం నాయుడుపేటలోని మరోచోట అమరా గార్డెన్లో వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే విజయశ్రీ ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.కె పజిల్లుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కే రఫీ, టిడిపి నాయకులు న్యాయవాది పసల.గంగాప్రసాద్, టిడిపి నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, అర్బన్ సీఐ బాబి డ్వాక్రా మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





**మీ భవిషత్...మీ చేతుల్లోనే**

# కష్టంగా కాకుండా ఇష్టంతో చదవండి

**- ఫుడ్ కమిషన్ చెర్మన్**

**చింతా విజయ ప్రతాప్ రెడ్డి**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు. పట్టణ ప్రాంతంలో ఉన్న జిల్లా పరిషత్ భాలికొన్నిత పాఠశాల.అంబేద్కర్ గురుకుల పాఠశాలను గురువారం ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ కమీషన్ చైర్మెన్ చింతా విజయ ప్రతాఫ్ రెడ్డి పాఠశాలలోని పరిసర ప్రాంతాలను. వంటి గదులను, స్టాక్ రూములను క్షున్నంగా పరిశీలించారు. మీరు విద్యార్థులకు పెట్టే భోజనంలో నాణ్యత లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ఛైర్మన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలలోని పిల్లలు బాగా చదువు కొని ఉన్నత స్థాయిలో ఉండాలన్న ఉద్యేశ్యం తో మీకు అన్ని విదాలుగా సౌకర్యాలు కల్పిస్తూ వస్తుందని అన్నారు. అంతే కాకుండ డొక్కా సీతమ్మ పేరుతో ఇంటర్ చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్యేశ్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న బోజన సౌకర్యం కల్పించడంజరిగిందని అన్నారు. మీ భవిషత్ మీ చేతుల్లోనే ఉందన్నారు. మీరు కష్టంగా కాకుండ కసిగా ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించి నపుడు ఇటు మీ ఊరికి మీ కుటుంబానికి కూడా గౌరవం దక్కుతుంది.మిమ్ములను మీ తల్లి తండ్రులు ఉన్నత స్థాయిలో చూడాలన్న కోరికను తీర్చాలని అన్నారు. చదువు అనేది ఒక ప్రభుత్వ ఉద్యోగానికే కాకుండ పలు రకాలు ప్రవేటు, వ్యాపారాలు లకు ఉపయోగ పడుతుందని అన్నారు. మీ చదువు కోసం మీ తల్లి తండ్రులు కూలీ, నా లీ, చేసి మీకు కావలసిన వాటిని మీకు సమకూరుస్తున్నారు .వారి కష్టాలను దృష్టిలో ఉంచుకుని కసితో చదివి అనుకున్నది చాదించాలని అన్నారు.





## పోలీస్ లాంచనాలతో హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మగ్గాం నరసయ్యకు పలువురు నివాళులు అర్పించారు.మండలంలోని జీలపాటూరు గ్రామానికి చెందిన ఏపీఎస్పీ బేటాలియన్ 9వ బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్ మగ్గాం నరసయ్య బుధవారం ఇంటి వద్ద గుండెపోటుతో మృతి చెందారు.ఈ మేరకు గురువారం నాడు నరసయ్య అంత్యక్రియలు పోలీస్ లాంచనాలతో ముగిసాయి.జీలపాటూరు గ్రామానికి విచ్చేసిన పలువురు పోలీస్ అధికారులు నరసయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఏపీ ఎస్పీ డీఎస్పీ విజయానంద్, స్థానిక ఎస్సై నాగరాజు, ఏపీఎస్పీ ఆర్.ఐ గోవిందరాజులు, వెంకటేశ్వర్లు, జాలయ్య, దూర్వసులు ఏపీఎస్పీ ఎస్సై మురళి కృష్ణా సిబ్బంది అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల అవగాహన కలిగి ఉండాలి



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వ్యాధి పట్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారులు శ్రీధర్ బాబు, సంధ్య లు తెలిపారు. గురువారం పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఎన్సీడీ, సిడి సంబంధించి మూడు పర్యాయాలు గ్రామీణ ప్రాంతాలుగా అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో ఉన్న క్యాన్సర్ బాధితులు 18 సంవత్సరాల నుండి పైబడిన వారికి క్యాన్సర్ పై స్కీనింగ్ చేయించడం దీనితో వచ్చే లాభాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఆశాలకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించాలంటూ ఆశాలు వైద్య సిబ్బంది కలసి ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెడ్ నర్స్ నిర్మల దేవి, ఫార్మసీ అధికారి ఇర్షాద్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్ పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులు షాపులు కేటాయింపుల్లో చేతివాటం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం కూరగాయల మార్కెట్ ఎదురుగా కొంతమంది గత కొన్ని సంవత్సరాలుగా చిన్న చిన్న షాపులు ఏర్పాటు చేసుకుని వీధి వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం కావడంతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలతో అధికారులు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. మున్సిపల్ కూరగాయల మార్కెట్ కు ఎదురుగా ఉన్నటువంటి షాపులను తొలగించే ప్రక్రియకు మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. కొంతమంది వీధి వ్యాపారులకు అయినా వారికి ఆకుల్లో కాని వారికి కంచంలో అన్న చందాన శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి ఎదురుగా ఉన్నటువంటి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కి ఆనుకొని ఉన్న ప్రభుత్వ వసతి గృహానికి ముందుగా ఉన్న స్థలాల్లో ప్రభుత్వం బంకులు పెట్టుకోవడానికి స్థలాలు కేటాయింపు ప్రక్రియ మొదలుపెట్టారు. వారికి అనుకూలంగా ఉన్నవారికి మంచి స్థలాలు, మిగిలిన వారికి ఇష్ట రాజ్యాంగ కేటాయింపులు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. స్థానిక శాసన సభ్యుడు ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## పెద్ద కన్నలి పాఠశాలలో విద్యాసమాగ్రి పంపిణీ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సౌకర్యార్థం. శ్రీకాళహస్తి ఇన్ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ లిమిటెడ్ ముంబై వారు సి ఎస్ ఆర్ ప్రోగ్రాం ద్వారా పాఠశాలకు అవసరమైన దాదాపు ఒక్క లక్ష యాభైవేల విలువచేసే కుర్చీలు, టేబుల్స్, బీరువాలు ,వాటరు ఆర్వో సిస్టం. విద్యార్థులకు అవసరమైన అట్టలు , జామెంట్రీ బాక్సులు, సామాగ్రి ఉచితంగా పంపిణీ చేశారు .ఈ సంస్థ ఇండియాలో ఏడు రాష్ట్రాలలో హౌసింగ్ లోన్ ద్వారా పేద ప్రజలు రుణ బాధలను తీరుస్తూ. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది. సంస్థ సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రవల్కర్. మోహన్, మురళి, శివ. ముఖ్య అతిథి తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో దాత శ్రీకాంత్ రావల్కర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మెరుగ్గా రాణించి ఉన్నతమైనటువంటి స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవయ్య, స్రవంతి, గీత పాల్గొన్నారు.



## జగన్ 2.0 అంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు

**-30 సంవత్సరాలు ఎక్కడుంటాడో..జైల్లోనా ?**
**-జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్**




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** లండన్‌కు వెళ్లొచ్చాక జగన్మోహన్ రెడ్డి ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావట్లేదని,గత జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఈ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసి,అభివృద్ధికి నోచుకోక..రాష్ట్ర ప్రజలను,రాష్ట్ర అభివృద్ధిని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టేశారని,ఇప్పుడు మళ్లీ 2.0తో వస్తున్నామంటే..రాష్ట్ర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో"చిట్టి రెడ్డి 2.0" అనే పేరుతో పోస్టర్ను ఆయన జన సైనికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ 2.0 అట్టర్ ఫ్లాప్ సినిమా అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.ఈసారి మనం అధికారంలోకి వస్తే 30 సంవత్సరాలు మనమే పరిపాలనలో ఉంటామని,రాష్ట్రాన్ని ఏలుతామని అనడం చూస్తే..జగన్ రెడ్డికి మతిభ్రమించి..మాట్లాడుతున్నారనీ ఎద్దేవా చేశారు.గతంలో 175 కు 175 అంటే, ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చి,మీ సేవలు ఇక చాలని,మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు.30 సంవత్సరాలు ఎక్కడ ఉంటారు? ప్రజల్లోనా,లేక జైల్లోనా అని ప్రశ్నించారు.గత కోడి కత్తి,గొడ్డలిపోటు దాడులను గుర్తు చేస్తూ,జగన్ 1.0లో బాబాయ్ హత్యతో రాజకీయం, ఇప్పుడు 2.%ూ% తో జగన్మోహన్ రెడ్డి వస్తాను అంటున్నారు.కాబట్టి కుటుంబ సభ్యులయిన విజయమ్మ,షర్మిల జాగ్రత్తగా వుండాలని సూచించారు. మీ బొచ్చు పీకడానికి ఇక్కడ ఖాళీగా ఎవరూ లేరని, మీ బొచ్చు మీరే పిక్కోవాలన్నారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని,ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రంపై శ్రద్ధచూపి పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలపడమే కాకుండా, రాష్ట్రానికి కావలసిన నిధులను సమకూరుస్తుందని గుర్తు చేశారు.ప్రధాని మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తూ.. మరో పది సంవత్సరాలు కూటమి ప్రభుత్వమే ఏపీలో కొనసాగుతుందని కిరణ్ జోష్యం చెప్పారు. సమావేశంలో హేమ కుమార్, మనోజ్, కిషోర్, హేమంత్, సాయిదేవ్, ఆది, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 9 గంటల విద్యుత్ సరఫరా

**-ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు**



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో రైతులకు 9 గంటల విద్యుత్తును సరఫరా చేస్తున్నామని ఆ సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ప్రముఖ తెలుగు దినపత్రికలో "సీమలో సాగుకు..7 గంటలే కరెంటు!" అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల పరిధిలోని రైతులకు 9 గంటల విద్యుత్తును సరఫరా చేస్తున్నామని వివరించారు. వేసవిలో విద్యుత్ వినియోగానికి అనుగుణంగా వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా అంశంపై జిల్లా అధికారులకు చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఆదేశాలిచ్చే క్రమంలో సమయ గణాంకాల్లో పొరపాటు దొర్లిందని తెలిపారు.ఆ తర్వాత సవరణతో కూడిన ఉత్తర్వులను సంబంధిత అధికారులకు జారీ చేశామని తెలిపారు. ఈ అంశంపై సంస్థ సీఎండి నుంచి నోట్ అప్రూవల్ తీసుకోకుండానే ఆదేశాలు జారీ చేసినందుకు గానూ చీఫ్ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) కు చార్జిషీట్ ఇవ్వడంతోపాటు ఆయనను బదిలీ చేయడం జరిగిందన్నారు. రైతులకు 9 గంటల విద్యుత్తును సరఫరా చేసేందుకు ఎపిఎస్పిడిసిఎల్ కట్టుబడి వుంటుందని సిఎండి సంతోష రావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 30 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ పేట చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, వెంకటరమణ యాదవ్,లక్ష్మణ్, శీను, గిరీష్ కుమార్, హేమంత్ కుమార్, ప్రదీప్ కుమార్, మనీ,ముని చంద్ర, వెంకటేష్, ఓంకార్, ప్రభాకర్, హనుమంత్, నాగార్జున, చందు, హరికృష్ణ, వెంకటేష్, ప్రతాప్ యాదవ్, వెంకటయ్య, కల్లిపూడి వెంకటేష్. వీర మహిళలు, శారద, గాయత్రి, బత్తేమ్మ, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బీరు బాటిల్స్‌తో దాడి చేసిన వ్యక్తుల అరెస్టు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బీరు బాటిల్స్‌తో వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన సంఘటనలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు వెదురు కుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య గురువారం తెలిపారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి ఫిబ్రవరి 3న సాయంత్రం 5 గంటల ప్రాంతంలో మోటారు సైకిల్ పై బ్రాహ్మణపల్లి చవటకుంట మార్గమధ్యంలో వెళుతుండగా రజనీకాంత్ (19), పవన్ (19), జ్యోతిశ్వర్ రెడ్డి అలియాస్ మహేష్ అను వ్యక్తులు శంకర్ రెడ్డి పై బీరు బాటిల్ తో దాడి చేసి గాయపరిచారు. గాయపడిన శంకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి పంపినట్లు ఎస్సై తెలిపారు

## అంకుర హాస్పిటల్‌లో బాలుడికి అరుదైన చికిత్స

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని అంకుర ఉమెన్స్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ కి కొన్ని రోజుల క్రితం తిరుపతికి చెందిన శబరిష్ అనే 13 సంవత్సరాలు గల బాలుడు ఫిట్స్ రావడంతో క్రిటికల్ కండిషన్‌తో అంకుర హాస్పిటల్ లో అడ్మిట్ అవడం జరిగింది. అయితే ఆ బాలుడికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆ బాలుడికి గిల్బియన్ బార్ర్ చిల్డ్రన్ తో సింద్రోం అని డాక్టర్లు నిర్ధారించడం జరిగింది. క్రిటికల్ కండిషన్లో ఉన్న అతనికి శ్వాస కోస, ఆక్సిజన్ థెరపీ తో తొమ్మిది రోజులపాటు మెకానికల్ వెంటిలేషన్ ద్వారా వైద్యం అందించారు. రెండు వారాల సమగ్ర సంరక్షణ తర్వాత అతను బుధవారం డిశ్చార్జి అవడంతో, హాస్పిటల్ యాజమాన్యం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు వంశీకృష్ణ, పార్థసారథి, దినేష్, రవిచంద్ర, రమణ, జగదీష్ లు మాట్లాడుతూ శబరీష్ బాలుడికి ఇన్ఫెక్షన్ ద్వారా మెదడుకు, ఊపిరితిత్తులు, హార్ట్ ప్రాబ్లం రావడం జరిగిందని, అంకుర హాస్పిటల్ లో ఎంతో నైపుణ్యం కలిగిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు అందుబాటులో ఉండడం వల్ల ఆ బాలునికి మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడడం జరిగింది అన్నారు. అనంతరం బాలుని తల్లిదండ్రులు మాట్లాడుతూ మేము ఎంతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి వచ్చామని, మొదట్లో చూపించిన డాక్టర్లు కష్టమని, ఇతర ప్రాంతాలకు తీసుకెళ్ళమని సలహా ఇచ్చారని, అయితే అంకుర హాస్పిటల్ చేర్చడం వల్ల మా బిడ్డ ప్రాణాలు డాక్టర్లు కాపాడారాని ఆవేదనతో సంతోషం వ్యక్తం చేశారు.



# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం పోలీస్‌స్టేషన్ ను నగరి డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను పెంచాలని, రాత్రులందు గస్తీలు నిర్వహించాల న్నారు. అనంతరం పలువు రికార్డులను తరికి చేసి సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై చిన్న రెడ్డప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

# మా గ్రామానికి దారి చూపండి

**– చెర్లోపల్లి గ్రామస్తుల వేడుకోలు**




**చిత్తూరు, మేజర్‌న్యూస్:** తమ గ్రామానికి వెళ్లాలంటే రహదారి మార్గం లేదని తమ దళిత వాడకు దారి చూపాలంటూ పెనుమూరు మండలం పులికల్లు పంచాయతీ చెర్లోపల్లి దళితులు గురువారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు మీడియాను ఆశ్రయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి వెళ్లే దారిలో రాతి కూసాలను నాటి గ్రామానికి వెళ్ళనివ్వకుండా గోపాల్ నాయుడు, నరసింహం నాయుడు తులసి రామ్ నాయుడు ,కోదండ నాయుడు ,కే.నరసింహనాయుడు జయచంద్ర నాయుడులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు... ఇప్పటికే దారిని అభివృద్ధి పేరుతో నిధులు కూడా మంజూరు అయిందన్నారు.. అయితే ఈ దారిలో దళితులు వెళ్ళరాదు అంటూ అగ్రవర్ణాలకు చెందినవారు అడ్డుకుంటున్నారని ఆవేదన చెందారు... స్పందనలో జిల్లా కలెక్టర్‌కు వినతి చేయడం జరిగిందని వెంటనే రాతి కుసలను తొలగించాలని కలెక్టర్ తాసిల్దార్ శ్రావణ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోవడంలేదని వాపోయారు.. తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు వేడుకున్నారు.

# పెన్షనర్ల సంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తా

**– పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పెన్షనర్ల సంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తానని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక పెన్షనర్స్ భవన్లో పెన్షనర్ల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ పెన్షనర్ల యొక్క సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్టు తెలియజేశారు. పెన్షనర్లకు హెల్త్ కార్డులు ఇతర పెన్షన్ల సమస్యలను జిల్లా సంఘం పరిష్కరించేందుకు కృషి చేస్తుందని అలాగే ఇటీవల పెన్షనర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పెన్షనర్ల సర్వసభ్య సమావేశం నిర్వహించి పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి జిల్లా నాయకత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో ఆదాయ పన్ను 12 లక్షలు మినహాయింపు పై నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాడు మాట ఇచ్చారు - నేడు అమలు చేశారు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని సింగరగుంట పంచాయతీ సింగర్ గుంటగ్రామ ప్రజలకు కూటమి ప్రభుత్వం రాగానే గ్రామంలో ఎక్కడ కూడా మట్టి రోడ్లు అనేటివి కనపడకుండా సీసీ రోడ్లు వేయిస్తాం అని ఎలక్షన్ ముందు టిడిపి ప్రభుత్వం మాటిచ్చిందన్నారు. అయితే ఇప్పుడు ఆ మాట ప్రకారం గురువారం సింగిరిగుంట గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణానికి టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ విషయమై గ్రామ ప్రజలు మాట నిలుపుకున్న టిడిపి ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సీవీ రెడ్డి , పోలీసు గిరి, జనసేన జిల్లా ప్రోగ్రామ్స్ కార్యదర్శి చైతన్య రాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ ,మణి, మంజు,మహేంద్ర, సింగిరి గుంట పంచాయతీ సచివాలయం కార్యదర్శి సుధారాణి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ ఆనంద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ ర్యాలీ



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్ డాక్టర్ ప్రవీణ ఎంబిబిఎస్ మెడికల్ ఆఫీసర్స్, శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూతలపట్టు ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం "జాతీయ నులిపురుగుల నివారణ కార్య క్రమం" సందర్భంగా ర్యాలీ, అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా కార్య కర్తలు, సూపర్ వైజర్‌లు పాల్గొన్నారు. పోస్టర్స్ ను ప్రదర్శించారు. ఫాంప్లెట్స్ పంచి పెట్టారు. ఈ నెల 10 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుంది.

# పులివర్తి దేవరాజుల నాయుడుకి ఎమ్మెల్యే పులివర్తి నాని నివాళులు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం పరిధిలోని దానమూర్తివారిపల్లి గ్రామా నికి చెందిన టిడిపి నాయకుడు పులివర్తి దేవరాజుల నాయుడు మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి పులివర్తి దేవరాజుల నాయుడు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఈ నెల 8,9వ తేదీలలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన మేళ నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర రావు తెలియజేశార. గురువారం స్థానిక పాత తిరుచానూరు రోడ్డులోని తిరుపతి ఆపరేషన్ ఏపీఎస్పీడీసీఎల్ ఆఫీస్ నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ ని పరిరక్షించేందుకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పథకాన్ని ముందుకు తీసుకు వచ్చారని తెలిపారు. ఈ పథకం అవగాహనపై తిరుపతి ఏపీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో అవగాహన మేళ నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతిలోని ప్రజలు ఈ అవగాహన మేళలో పాల్గొని సోలార్ ప్యానలను ఎలా అమర్చుకోవాలి ఎలా వినియోగించుకోవాలి సబ్సిడీ ఇతర విషయాలపై ఈ మేళ లో తెలియజేయునట్లు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై అవగాహన పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనీ తెలిపారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకుని, విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చు అని అన్నారు.సౌర శక్తి వినియోగం ద్వారా విద్యుత్ అవసరాలను స్వయంగా తీర్చుకోవచ్చుని, ప్రభుత్వం ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.సౌర విద్యుత్ వల్ల ప్రకృతికి నష్టం లేకుండా, విద్యుత్ బిల్లులు కూడా గణనీయంగా తగ్గుతాయని చెప్పారు. ప్రతి ఇంటి రూఫ్‌టాప్‌పై 1 కిలోవాటుకు రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు చొప్పున ప్రభుత్వ రాయితీ లభిస్తుందని, మిగతా సొమ్ము బ్యాంకులు తక్కువ వడ్డీ రేటుకు రుణాలుగా సమకూరుస్తాయని వివరించారు. ఈ పథకం కింద ఎస్సీ ఎస్టీ వినియోగదారులకు రెండు కిలో వాట్స్ వరకు ఉచిత విద్యుత్ లభిస్తుందన్నారు. అదనంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను విక్రయించడం ద్వారా సంవత్సరానికి రూ.18,000 వరకు సంపాదించకోవచ్చునని. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.75,000 కోట్ల పెట్టుబడి పెట్టిందినీ తెలియజేశారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులు తమ విద్యుత్ అవసరాలను స్వయంగా తీర్చుకోవడంతో పాటు, అదనపు ఆదాయం పొందవచ్చు అని, పర్యావరణానికి హాని చేయని సౌర శక్తి వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చునని తెలియజేశారు.

# ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ చేసిన జిల్లా డిప్యూటి చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి

**తడ, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జె. రామ్మోహన్ రావు గురువారం తడ మండల పరిషత్ కార్యాలయం నందు తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆయనకు మండల అధ్యక్షుడు కెలవి రఘు రెడ్డి, ఎంపీడీవో ఎన్ విజయకుమార్ శాలువాలతో సత్కరించారు. తదుపరి మండల పరిషత్



కార్యాలయానికి సంబంధించి వివిధ రకాల అకౌంట్స్ రిజిస్ట్రర్లు, రికార్డ్స్, మండల పరిషత్ జనరల్ ఫండ్స్,15వ ఫైనాన్స్ రికార్డ్స్ మొదలగు అన్ని ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకుని తడ మండలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. తదుపరి తడ కండ్రిగ – 2 సచివాలయంను కూడా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ప్రస్తుతం జరుగుతున్న వివిధ సర్వేలపై ఆరాతీశారు ప్రతి ఒక్కరూ డ్యూటీలకు సమయపాలన పాటించాలని మండలంలో అభివృద్ధి పనులను పరిశీలించి అభివృద్ధి బాటలో నడిపించాలని సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కోరారు ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ కళా గాబ్రెల్, సచివాలయం సిబ్బంది , పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# రథసప్తమి పర్వదినాన ఆరోగ్య యోగం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రథసప్తమి పర్వదినాన యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎస్.పి. జ్యూవలర్స్ అధినేత చరణ్ యోగా గురువులతో కలిసి వివిధ పాఠశాలలు విద్యార్థులతో సూర్య నమస్కారాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్ల నిద్రలేమి, మధుమేహం, రక్తపోటు, గుండె సమస్యలు, ఆస్తమా, గ్యాస్ట్రిక్, థైరాయిడ్, కీళ్లనొప్పులు, స్థూలకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరిగిపోయాయని, అందుకు యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎస్.పి.జ్యూవలర్స్ అధినేత చరణ్ యోగాపై అభిమానాన్ని చాటుకున్నారు. రథసప్తమి పర్వదినాన శ్రీకాళహస్తికి చెందిన శ్రీశివసాయి యోగా సెంటర్ గురువు ఆయిలం సుజాత ఎస్.పి.జ్యూవలర్స్ అధినేత చరణ్ సహకారంతో ఎంజిఎం స్కూల్ హెడ్ టీచర్, పిల్లలతో, శ్రీచైతన్య స్కూల్ పిల్లలతోను, యోగా సెంటర్ పిల్లలతోనూ వేదాం రోడ్డు నందు గల సురేష్ గార్డెన్స్ నందు సూర్య నమస్కారాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపించి, ప్రశంసపత్రం అందించారు.

# బస్సు ఢీకొని ఉపాధ్యాయురాలి మృతి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** పాపా నాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2019 నుండి అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయురాలు కరిమునిసాబేగం గురువారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఆమె పదవ తరగతి ఉదయం తరగతులకు హాజరవుతుండగా రేణిగుంట వద్ద మర్రిగుంట సర్కిల్‌లో పాపా నాయుడు పేట మడిబాక వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం ఆమెను అమర హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది.

# ఎస్పీడబ్ల్యూజేసీలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో (ఎస్పీడబ్ల్యూజేసీ) 32వ కళాశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పక్కా నిర్దిష్ట ప్రణాళికతో గత సంవత్సరం సాధించిన 92శాతం ఫలితాలను విశదీకరిస్తూ కళాశాల పాఠ్య, సహపాఠ్య, కార్యక్రమాలన్నింటినీ సమగ్రంగా నివేదించడం జరిగింది. కళాశాలలో పాఠ్య అంశాలతో పాటు విద్యార్థినిలకు పోటీ పరీక్షలపైన అవగాహన కల్పిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు అయినటువంటి ఎన్ఎస్ఎస్,ఎన్ సి సి,స్పోర్ట్స్, గేమ్స్, భవిష్యత్తులో ఉపయోగపడే వాటికోసం మానసిక వికాస నిపుణుల చేత సమగ్ర అంశాల పైన మంచి వక్తల చేత మొదలైన వాటన్నింటిపైన తగిన తర్ఫీదునిస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిది టీటీడీ అదనపు ఆర్థిక ముఖ్య గణాంకాధికారి ఎస్.రవిప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ విద్యలోనే చక్కటి పునాది నిర్మించుకోవాలని పదవ తరగతి వరకు 50 శాతం చదువుకుంటే 25 శాతం ఇంటర్మీడియట్ విద్యలోనే మిగతా 25 శాతం మనకు మనమే స్వయంకృషితో ఎదగాలన్నారు. టిటిడి ఉప అటవీశాఖా ధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశుని పాదాలు చెంత చక్కటి వాతావరణంలో ఆసక్తితోనే కాకుండా పట్టుదలతో అభ్యసించాలని సోదాహరణంగా వివరించారు. ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ టిటిడి విద్యాసంస్థలు సంస్కృతి సాంప్రదాయానికి నెలవని గట్టి సంకల్పంతో దృఢ నిశ్చయంతో అవకాశాలను వినియోగించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టిటిడి సంస్థకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మీకు ఇష్టమైన రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ డా. నారాయణమ్మ, డా.సత్యనారాయణ, మనో విజ్ఞాన శాస్త్ర ప్రొఫెసర్ డా.ఉమారాణి, పత్తిపాటి వివేక్, హాస్టల్ వార్డెన్స్ డా.స్నేహలత, యామిని సుధా,డా. ధనమ్మ, విద్యార్థి సమాఖ్య సభ్యులు డా.జయమ్మ,మునేంద్ర,డా. రాజేంద్రప్రసాద్, డా.జానకిరామిరెడ్డి కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## గ్రీవెన్స్ అర్జీలతో పాటు రీసర్వేపై వెంటనే పరిష్కరించండి

### గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా



**వాకాడు, మేజర్‌న్యూస్:** గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలకు, రీసర్వే పనులకు ప్రజలకు వెంటనే పరిష్కరించాలని గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా తెలిపారు. గురువారం వాకాడు తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలోని అన్ని రికార్డులను పరిశీలించారు, ఈ సందర్భంగా రెవెన్యూ సమావేశంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు ప్రజలకు తెలియజేయాలని, అదేవిధంగా గ్రీవెన్స్‌లో రెవెన్యూ కార్యాలయం వచ్చినటువంటి అర్జీలను వెంటనే పరిష్కరించాలని, మండలంలోని జరుగుతున్న రీసర్వే పనులను సర్వేయర్లు త్వరగా చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా సర్వే చేయాలన్నారు, వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎలాంటి సమస్యను తీసుకురాకుండా ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వోలు, సచివాలయం సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవి శ్రీవారి పాదాలే

### టీటీడీ దేవస్థానం నామాలు, కాలువను ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి చేయాలి: గ్రామస్తులు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతికి సమీపన రామచంద్రపురం మండలంలోని నెన్నూరు, నడవలూరు పంచాయతీ మధ్యలో ఉన్న శ్రీవారు స్నానం ఆచరించి తిరునామాలు తీసుకున్న నామాల కాలవలో ఆదివారం లభించిన పాదాలు అవి శ్రీవారి పాదాలని నడవలూరు గ్రామస్తులు అన్నారు. గురువారం పాదాలను పైభాగం ఉన్న స్వామివారి దగ్గర జత చేర్చారు. రెండు సరిపోవడంతో అది శ్రీవారి పాదాలు అని నిర్ధారించుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ కలియిక దైవం వెంకటేశ్వర స్వామి వారు పద్మావతి అమ్మవారిని పరిణయం ఆడి తిరుమలకు వస్తు ఏగుల పర్వతం పైన యోగులు, సిద్ధ పురుషుల కోరిక మేరకు వారికి అభయమిచ్చి ముక్కోటికి వచ్చి పవిత్రమైన నామ కాలవలో స్నానం ఆచరించి నామాలు ధరించారు. ఇలా తొమ్మిది రోజులు పాటు నామాలు ధరించిన స్వామి వారు ముక్కోటికి చేరుకున్నారు. స్నానమాచరించిన ప్రదేశంలో స్వామివారి విగ్రహం ఏర్పాటు చేశారు. అనంతరం కార్వేటినగరం రాజులు, తమిళనాడు భక్తులు తిరుమలకు స్వామివారి దర్శనం కోసం గుండోడు కణం వచ్చే భక్తులు ఈ యొక్క నామ కాలువలో స్నానం చేసి నామాలు ధరించి స్వామివారి దర్శనం కోసం వచ్చేవారు. అయితే నవాబుల కాలంలో హిందూ దేవాలయాల దాడులు జరిగా సమయంలో ఈ యొక్క నామాల కాలవలో ఉన్న స్వామి విగ్రహంపై దాడులు చేసి ధ్వంసం చేసినట్లుగా గ్రామస్తులు తెలుపుతున్నారు. గత కొంతకాలం ముందు స్వామివారి పాదాలు లేకుండా విగ్రహం నామ కాలువ పరిశీల ప్రాంతంలో బయటపడగా విగ్రహాన్ని నడవలూరు గ్రామస్తులు తమ గ్రామంలో ఒక గుడి ఆవరణంలో పెట్టారు. గత ఆదివారం నామాల కాలువ గట్టుపైన స్వామి పాదాలు బయటపడటంతో ఆ యొక్క పాదాలకు రథసప్తమి పర్వతనాన్ని పురస్కరించుకొని నామ కాలవలో పవిత్ర స్నానం చేసి గోవింద నామాలు పలికారు. గురువారం ఆ యొక్క పాదాలను పైభాగమైన స్వామి వారి విగ్రహం దగ్గర జత చేర్చారు. రెండు సరిపోవడంతో ఇవి స్వామి వారి విగ్రహాలన్నారు. అందరి అభిప్రాయం తీసుకున్న తర్వాత ఆ యొక్క విగ్రహాన్ని బాగు చేసి నామకాల్వ పరిసర ప్రాంతాల్లో నెలకొల్పుతామని గ్రామస్తులు తెలిపారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్పందించి స్వామివారి నామాల కాలవను అధీనంలోకి తీసుకొని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు, పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి కమిషనర్ స్థల పరిశీలన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రజా అవసరాల దృష్ట్యా ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరంలో ప్రజల కోసం మరిన్ని ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులతో కలసి రైల్వే స్టేషన్, జగజ్జీవన్ రామ్ పార్కు ప్రాంతాల్లో కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారని అన్నారు. ఈ మేరకు ప్రజల రద్దీ ఎక్కువగా ఉన్న రైల్వే స్టేషన్ తో మరి కొన్ని ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ఈ మేరకు స్థల పరిశీలన చేశామని అన్నారు. వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డీఈ రమణ, సర్వేయర్ కోటేశ్వర రావు తదితరులు ఉన్నారు.



## జిల్లా అధికారులను కలసిన ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని పలు సమస్యలపై ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ జిల్లా అధికారులను కలసి వినతులు అందచేశారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, డిఆర్ఓ నరసింహులపు కలసి పలు సమస్యలపై అధికారులకు వివరించారు. నియోజకవర్గంలో పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో పేదలకు ఇవ్వాల్సిన పరిహారం పై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా నియోజకవర్గంలోని పరిస్థితులపై జిల్లా ఎస్పికి వివరిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



## బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు



(మొదటిపేజీ తరువాయి)

మద్యం దుకాణాల నుంచి మద్యం సరఫరా చేస్తున్నారని, చుట్టుపక్కల గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు కిరాణా షాపులలో, చిన్న చిన్న దుకాణాలలో సైతం అమ్ముతున్నారు.

**పేరుకే కిరాణం.. అమ్మేది మద్యం?...** నాయుడుపేట పట్టణ కేంద్రంలోను, గ్రామాల్లోనూ కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్‌షాప్‌లో యజమానులు సిండికేట్‌గా ఏర్పడి కొన్ని కొన్ని ఊర్లకు ఒక షాపు అనే విధంగా నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు...** విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది.

**మత్తుకు బానిసవుతున్న యువత...** గ్రామాల్లో గల్లీగల్లీకో బెల్ట్ షాపు వెలుస్తుండడంతో యువకులు మద్యానికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. అప్పులు చేసి మరి అధిక ధరకు మద్యాన్ని కొనుగోలు చేసి ఇబ్బందుల పాలవుతున్నారు. బెల్ట్ షాపుల్లో వేకువజామున మద్యం దొరుకుతుండడంతో నాయుడుపేట మండల వ్యాప్తంగా ఈ పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పాలకులు అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు అని ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది నేతల ప్రోత్సాహంతోనే గ్రామాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా పట్టించుకోక పోవడంతో బెల్టుషాపుల నిర్వాహకులకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇకనైనా అధికారులు బెల్ట్ షాపులపై నిఘా ఉంచి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ వెంకటస్వామి వర్ధంతి




**తిరుపతి రూరల్ మేనేజర్ న్యూస్:** మాజీ పార్లమెంటు సభ్యులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఎన్.వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా వెంకటస్వామి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం ,మిట్టూరు గ్రామం లోని ఆయన సమాధి వద్ద ఘనంగా ఆయనకు నివాళులు అర్పించి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యుడు సోము మాట్లాడుతూ నిజాయితీకి నిర్వచనం గా నిలుస్తూ ఎంతో మంది నిరుపేదలకు సహాయం చేశాడని కొనియాడారు.ఆయన ఐఏఎస్ అధికారిగా మరియు ఎంపీగా ఆయన జీవితంలో తిరుపతి అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందన్నారు. తిరుపతి ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువలేనివని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో వెంకటస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భాస్కర్ ,నరేంద్ర, మస్తాన్, సుబ్రమణ్యం, తేజ, గోపి, రాము తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ రాయల్ ను కలిసిన తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ..

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మొన్న జరిగిన తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికలో తన గెలుపుకు సహకరించినందుకు జనసేన పార్టీ వ్యవస్థాపకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఆపార్టీ కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు ,జనసేన కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ తెలిపారు , అనంతరం కిరణ్ రాయల్ ను సన్మానించి భవిష్యత్తులో మీరు కూడా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని అ గంగమతల్లి ని కోరుకుంటానని అభినందనలు తెలియజేశారు.



## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు 12 వరకు పెంపు

**: ఎంపీడీవో ఎన్ విజయకుమార్**

**తడ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈ నెల 12 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 12 లోపు అప్లై చేసుకోవాలని ఎంపీడీవో యెన్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో గురువారం సాయంత్రం వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఎస్సీ, ఎస్టీ బీసీలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

**నగరి, మేజర్ న్యూస్:** విజయపురం మండలంలోని పాతార్కడు అరుండతివాడలో మరియు ఇల్లు నిర్మాణానికి 5 లక్షల పెంచివ్వాలి విజయపురం మండలంలో అర్హులైన పేదలందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలి సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్. విజయపురం మండలంలోని పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని పాతర్కాడు వారికి ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరుతూ సిపిఐ పార్టీ మండల నాయకులు రవి ఏసు పాదం అధ్యక్షతన విజయపురం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ఈరోజు విజయపురం మండలంలో ఉన్న పేదల ప్రజలకి ఎస్సీ ఎస్టీ బీసీలకు అర్హులైన పేదలకు అందరికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా మూడు సెంట్లు ఇంటి స్థలాల కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో పాతర్కాడు ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరుతూ 2023లో పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగింది. అప్పట్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర 7 రోజులు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది. ఆ సందర్భంగా అప్పుడున్న ఆర్డీవో గారు ఎమ్మార్వో గారు కచ్చితంగా మీకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ అప్పుడున్న ప్రభుత్వం స్పందించలేదు. 2023 లోనే కోసల నగరం సచివాలయంలో ఆన్లైన్లో కూడా పెట్టించడం కానీ వారికి న్యాయం జరగలేదు. ఇప్పుడైనా అధికారులు స్పందించి ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇంటి స్థలాల్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకులు అందరూ వారు చేయి



పోరాటానికి మద్దతు ఇచ్చారు. ఈరోజు వాళ్ళు అధికారంలో ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే కూడా వారికి న్యాయం చేయాలని సిపిఐ పార్టీగా కోరుతున్నాము. అర్హులు ఆ%శీ%దరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము. విజయపురం మండలంలో ఉన్న రెవెన్యూ అధికారులు స్పందించి మేము ఇచ్చిన అర్జీలపై సర్వే చేసి అందరికీ మూడు సెంట్లు భూమి కేటాయించి, వారికి ఇంటి పట్టాలి ఇచ్చి ఇల్లు నిర్మించడానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అధికారులు అర్హులు అయిన వారిని గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఎమ్మార్వోకి వినతి పత్రంతోపాటు అర్హులైన వారికి ఇంటి స్థలాల కోసం వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య. సిపిఐ పార్టీ మండల నాయకులు రవి ఏసు పాదం గ్రామంలో మహిళా సంఘం నాయకులు రాధా భూదేవి ఝాన్సీ కవిత మధు మౌనిక మురుగమ్మ అమ్ములు ప్రభ లావణ్య హేమావతి మహిళలు పాల్గొన్నారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఈనెల చివరిన యాక్షన్ రీసెర్చ్ వర్క్ షాప్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న జిల్లా విద్యాశిక్షణ సంస్థలో ఈనెల ఆఖరిన యాక్షన్ రీసెర్చ్ పై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు డైట్ ప్రధానచాలు డాక్టర్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల చివరి వారంలో యాక్షన్ రీసెర్చ్ పై ఆసక్తి కలిగిన వారికి వర్క్ షాప్ నిర్వహించబడును. ఈ వర్క్ షాప్ లో పాల్గొనదలిచిన వారు కింది లింక్ ను ఉపయోగించి తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 50 మందికి మాత్రమే అవకాశం కల్పించబడును. గత సంవత్సరంలో పాల్గొన్నవారు తమ వివరాలను లింక్ లో నమోదు చేయవలెను.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం

**– సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కోర్టుకు ఎదురుగా మున్సిపల్ కాలనీ వద్ద ఇంటి స్థలాలు కొరకు అర్జీలు వ్రాసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు పోరాటం చేస్తామని ఎర్రజెండా నీడన ఉంటేనే పీడిత వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండు చేశారు. ఇల్లు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు నిధులు ఇవ్వడంతో పాటు. నిర్మాణ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఈ డిమాండు సీపీఐ మాట కాదని. సాధారణ ఎన్నికల సందర్భంగా నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ఇచ్చారు. చంద్రబాబు చెప్పిందే తాము అడుగుతున్నాం తప్ప. కొత్తగా ఏమీ అడగడం లేదన్నారు. కానీ గత ప్రభుత్వం ఒక సెంటు రెండు సెంట్లు ఇచ్చినటువంటి స్థలాలని పరిశీలించి వారికి కూడా న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్దే ఇళ్ల నిర్మాణం చేయిస్తామన్నారు. ప్రభుత్వం వద్ద నిధులకు కొరత లేదని. బడ్జెట్ సైతం రూ.2.94 లక్షల కోట్లు కేటాయిం చారన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చిన తరువాత మిగతా హామీలపై ప్రభుత్వాన్ని నిలదీద్దామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అర్హులైన మహిళలకు నెలకు 1,500 వంతున ఆర్థిక సాయం చేస్తామని చంద్రబాబు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని. ఆయన అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటుతున్నప్పటికీ హామీలు అమలు చేయలేదన్నారు. చంద్రబాబు మాట తప్పడం మామూలేనని విమర్శించారు. ఈ హామీలన్నీ నెరవేర్చాలని ఆయన డిమాండు చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలో లేనపుడు ఒకమాట. అధికారంలోకి వచ్చాక ఒకమాట చెబుతారన్నారు. ఏమైనా నిలదీస్తే నిధులు లేవని. వైసీపీ హయాంలో జగన్ ప్రభుత్వ ఖజానా ఖాళీ చేశారని చంద్రబాబు నాయుడు చెబుతున్నారన్నారుఖజానా విషయం తమకు తెలియదని. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఇక ఇళ్ల స్థలాలు సాధించే వరకు ఎర్రజెండా వదలకూడదని ఆయన పేదలకు పిలుపునిచ్చారు. పేదలు తమ ఇంటి స్థలాలు ఇతరులకు విక్రయించ కూడదని సూచించారు. జగన్ హయాంలో పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో ఒకటన్నర సెంటు వంతున ఇచ్చిన స్థలాలు ఎందుకు కొరగాకుండా పోయాయన్నారు. ఎన్డీయే కూటమి ఎన్నికలు హామీ మేరకు పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు వంతున స్థలాలు ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ గుర్తు చేయడానికే ఈ నిరసన చేస్తున్నా మన్నారు. ఇందులో భాగంగానే గ్రామ, వార్డు సచివాలయాలు, మండల స్థాయిల్లో ఇంతకు మునుపే పేదలచే వినతి పత్రాలు అధికారులకు ఇచ్చామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు నిరంతరం పోరాటం చేయాల్సి ఉందన్నారు. పోరాటం చేస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి వివిధ వర్గాలకు చెందిన పేదలు సుమారు లక్ష కుటుంబాల వరకు ఉన్నారని. వీరందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిం చాలన్నారు. ఈ వర్గాలు పేదలు ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి స్థలాలు విషయంలో చంద్రబాబు ఇచ్చిన హామీ ఇంతవరకు కార్యరూపం దాల్చ లేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చించేందుకే ఈ పోరాటం చేస్తున్నామన్నారు. అందుకోసం ఈనెల 10వ జిల్లా వ్యాప్తంగా మండల కార్యాలయాల వద్ద ఇళ్ల స్థలాలు అర్జీలు బాధ్యులు ఇచ్చి ధర్నా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య. నగర కార్యదర్శి గోపి. ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు చార్ లత. శీను చందు. తదితరులు పాల్గొన్నారు.

